**174వ అధ్యాయం**

# ١٧٤ - بَابُ مَا يَقُولُ إِذَا نَزَلَ مَنْزِلاً

# ప్రయాణంలో దిగినచోట ఈ వాక్యాలు పఠించాలి

982. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ఖౌలా బిన్తె హకీమ్ (రజి.అన్హా) తెలియ జేశారు : (ప్రయాణంలో) ఎక్కడయినా దిగినప్పుడు ఈ వాక్యాలు పఠించేవారికి తిరిగి ఆ ప్రదేశం నుండి బయలుదేరే వరకు ఎలాంటి కీడూ జరగదు -

"అవూజు బికలిమాతిల్లాహిత్తామ్మాతి మిన్ షర్రి మా ఖలఖ్"

నేను దేవుని సంపూర్ణ వచనాల ఆధా రంగా యావత్తు సృష్టి కీడు నుండి ఆయన శరణు వేడుతున్నాను. (ముస్లిం)

٩٨٢ - عن خَولَةَ بنتِ حَكِيمٍ رَضِيَ اللهُ عنها قالتْ: سَمِعْتُ رسولَ اللهِ ﷺ يقولُ: «مَنْ نَزَلَ مَنْزِلًا ثُمَّ قَالَ: أَعُوذُ بِكَلِمَاتِ اللهِ التَّامَّاتِ مِنْ شَرِّ مَا خَلَقَ، لَمْ يَضُرَّهُ شَيْءٌ حَتَّى يَرْتَحِلَ مِنْ مَنْزِلِهِ ذلكَ» رواه مسلم.

*(సహీహ్ ముస్లింలోని దైవధ్యానం, ప్రార్థనల ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

ఇక్కడ 'వచనాలు' అంటే దేవునికి చెందిన ఆదిమధ్యాంతరహిత గుణవిశేషాలు అని అర్థం. 'సంపూర్ణ' వచనాలంటే ఎలాంటి లోపానికి గాని, దోషానికిగాని ఆస్కారం లేని దేవుని పవిత్ర నామాలు, గుణవిశేషాలని భావం. ప్రయాణంలో ఎక్కడయినా దిగేముందు ఈ వాక్యాలు చదువుకునే మనిషి దైవకృపతో అన్నిరకాల కీడుల నుంచి రక్షణపొందుతాడు.

983. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: ప్రయాణంలో రాత్రి అయితే దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రార్థించేవారు : "ఓ భూమీ! నీకూ నాకూ ప్రభువు అల్లాహ్‌యే. నేను అల్లాహ్ శరణు వేడు

٩٨٣ - وعنِ ابنِ عُمَرَ رَضِيَ اللهُ عَنهمَا قال: كانَ رسولُ اللهِ ﷺ إذا سَافَرَ فَأَقْبَلَ اللَّيْلُ قال: «يَا أَرْضُ! رَبِّي وَرَبُّكِ اللهُ، أَعُوذُ بِاللهِ مِنْ شَرِّكِ وَشَرِّ مَا فِيكِ،

وَشَرِّ مَا خُلِقَ فِيكِ، وَشَرِّ مَا يَدِبُّ عَلَيْكِ، أَعُوذُ باللهِ مِنْ شَرِّ أَسَدٍ وَأَسْوَد، وَمِنَ الحَيَّةِ وَالعَقْرَبِ، وَمِنْ سَاكِنِ البَلَدِ، وَمِنْ وَالِدٍ وَمَا وَلَد» رواه أبو داود. «وَالأَسْوَدُ»: الشَّخص، قال الخَطَّابي: «وسَاكِن البَلَدِ»: هُمُ الجِنُّ الَّذِينَ هُمْ سُكَّانُ الأَرْضِ. قال: وَالبَلَد مِنَ الأَرْضِ مَا كَانَ مَأْوَى الحَيوانِ، وَإِنْ لَمْ يَكُنْ فِيهِ بِنَاءٌ وَمَنَازِلُ. قَال: وَيَحتَمِلُ أَنَّ المُرَادَ بِـ«الوَالِدِ»: إبْلِيسُ، وَ «مَا وَلَدَ»: الشَّيَاطِينُ.

తున్నాను. నీ కీడు నుంచి, నీలో వున్న వాటి కీడు నుంచి, నీలో పుట్టించబడిన వాటి కీడు నుంచి, నీ ఉపరితలంపై నడిచేవాటి నుంచి, ఇంకా పులుల నుంచి, పెద్ద సర్పాలనుంచి, చిన్న పాముల నుంచి, భూలోకవాసుల నుంచి, తండ్రి నుంచి, అతని సంతానం నుంచి కూడా నేను అల్లాహ్ శరణువేడు తున్నాను.” *(అబూ దావూద్)*

ఇమామ్ ఖత్తాబీ ఇలా అంటున్నారు : పై హదీసులో భూలోకవాసులంటే భూమిలో విహరించే జిన్నాతులు అని అర్థం. బహుశా తండ్రి అంటే ఇబ్లీసు అనీ, సంతానమంటే షైతానులు అని భావం కావచ్చు.

*(సుననె అబూ దావూద్‌లోని జిహాద్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

ఎంతో సమగ్రమైన, భావగర్భితమైన ప్రార్థనా వచనాలు ఇవి. భూమిలో ఉన్నవి అంటే హానికరమైన జంతువులు, నేలమీద పాకే విషపూరిత జంతువులు అని అర్థం. నీలో పుట్టించబడినవి అంటే చెట్టు మొదలగు వాటికి ఢీ కొనటం కావచ్చు. ప్రయాణంలో రాత్రిపూట ఇలాంటి ప్రమాదాలు జరగటానికి చాలా ఎక్కువ అవకాశాలుంటాయి. అంచేత ప్రయాణంలో ముఖ్యంగా రాత్రిపూట ఈ దుఆ చేసుకోవాలి.